RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

సంపుటి :17 | సంచిక : 238 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 5-7- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 17 | ISSUE : 238 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 5-7-2026 | PAGES: 8 | PRICE : 2/- RS



## ఆదర్శ గ్రామంగా నలగంపల్లె..

# కుప్పం అంతటా 'నెట్ జీరో' మోడల్

- కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- 'నెట్ జీరో' విధానాన్ని పాటిస్తున్న నలగంపల్లె గ్రామంలో పర్యటన
- సౌర విద్యుత్ వినియోగంతో నెలకు రూ.400 ఆదా చేసుకుంటున్న గ్రామస్థులు
- ఈ విధానాన్ని కుప్పం అంతటా అమలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని, ఈవీలను చేర్చాలని సూచన

**కుప్పం, సిటిజన్ టైమ్స్**

సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటన కొనసాగించారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన నలగంపల్లె గ్రామాన్ని సందర్శించి, అక్కడి ప్రజలు అవలంబిస్తున్న వినూత్న 'నెట్ జీరో' విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. సౌర విద్యుత్ వినియోగం, వ్యర్థాల నిర్వహణ, నీటి పొదుపు వంటి పద్ధతులతో ఆదర్శంగా నిలుస్తున్న ఈ గ్రామంపై ఆయన ప్రశంసలు కురిపించారు. శనివారం ఉదయం నలగంపల్లె గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి, స్థానిక ప్రజలతో కలిసిపోయారు. ఓ గ్రామస్థుని ఇంటికి స్వయంగా

తరువాయి 2లో..



## మంత్రి నారా లోకేశ్ కు దక్షిణ కొరియా అధికారిక ఆహ్వానం...

# పర్యటన షెడ్యూల్ ఇదిగో!

- జూలై 5 నుంచి 11 వరకు కొరియాలో పర్యటన
- ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన ఎజెండా
- ఎల్జీ, హ్యోసంగ్ వంటి దిగ్గజ సంస్థలతో కీలక సమావేశాలు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం కొరియాలో ప్రత్యేక రోడ్ షో

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తమ దేశంలో పర్యటించాలని రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) ప్రభుత్వం ఆయన్ను అధికారికంగా ఆహ్వానించింది. ఈ మేరకు ఆయన జూలై 5 నుంచి 11వ తేదీ వరకు కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్.. కొరియాలోని పలు మంత్రిత్వ శాఖల

తరువాయి 2లో..



## ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొంది: ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రభుత్వ విధానాలు, ఇంధన దిగుమతుల్లో వైవిధ్యం పాటించడం, బలమైన ద్వైపాక్షిక సంబంధాలతో సంక్షోభం నుంచి తక్కువ భారంతో బయటపడ్డామన్నారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రాలో.. దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్

తరువాయి 2లో..

## ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

# కీలక బిల్లులు, రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ

- జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- మారుతున్న రాజకీయ సమీకరణాల నడుమ జరగనున్న భేటీ
- మహిళా రిజర్వేషన్, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లులు అజెండాలో ఉండే అవకాశం
- శివసేన, తృణమూల్ రెబల్ ఎంపీల విలీనంతో ఎన్డీయే బలం పెరిగే ఛాన్స్
- తీవ్ర నేరాల్లో జైలుకెళ్తే పదవులు రద్దు చేసే బిల్లును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జులై 20వ తేదీ నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన తన

తరువాయి 2లో..

## ఇక డీజిల్ వంతు..

## 15% ఐసోబ్యుటనాల్ కలపడంపై కేంద్రం దృష్టి



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**


చమురు దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం మరో ప్రయత్నం చేస్తోంది. డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యుటనాల్ కలపడంపై దృష్టి సారించింది. దేశంలో ఇంధన భద్రతను మెరుగుపరిచేందుకు, రవాణా రంగంలో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంపై కేంద్ర రోడ్డు, రవాణా శాఖ

తరువాయి 2లో..

## పాపికొండల విహార యాత్రకు గ్రీన్ సిగ్నల్.. 20 రోజుల తర్వాత పునఃప్రారంభం

- 20 రోజుల విరామం తర్వాత తిరిగి ప్రారంభంకానున్న పాపికొండల యాత్ర
- సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విహార యాత్రకు అధికారుల గ్రీన్ సిగ్నల్
- తనిఖీల అనంతరం 15 ప్రైవేట్, ఒక ఏపీటీడీసీ బోటుకు అనుమతి
- శనివారం నుంచి గండి పోచమ్మ ఆలయం వద్ద నుంచి సేవలు పునఃప్రారంభం

తరువాయి 2లో..



## వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

# ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!

- వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు
- రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు
- మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్
- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100
- వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్ఎంసీ తప్పనిసరి

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామ మాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన సర్కార్, తాజాగా మరో కీలక ముందడుగు వేసింది. వారసత్వ ఆస్తుల పంపకాల దస్తావేజు రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే, ఆటోమేటిక్‌గా

తరువాయి 2లో..

